www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
30 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com




## శాసనసభ ఎన్నికల అభ్యర్థులు వ్యయంపై ప్రత్యేక శిక్షణ

- శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి

4



## వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

- హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి సాంబరాజు
- ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

4



## ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిటిజన్ హాస్పిటల్,సౌజన్యంతో గుండె సంబంధిత

3



# పేదల సొంతింటి కలను కేసీఆర్ నెరవేర్చిండు

## అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

- ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు
- పైసా ఖర్చు లేకుండా అర్హు లైన పేదలకు డబుల్ బెడ్ రూం లు
- మూడవ విడతలో 1816 మంది లబ్దిదారుల ఎంపిక
- 3 విడతలలో కలిపి 2816 మంది ఇండ్ల కేటాయింపు
- ఇండ్లు పొందిన లబ్దిదారులతో ఆత్మీయ సమావేశం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

అబ్బుర పరిచే ఆత్మగౌరవ సౌధం డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాండమైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆన్ లైన్ డ్రా లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఎంపికైన 1816 మంది లబ్దిదారులు శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి,కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో పాల్గొన్నారు.ఈ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు మాట్లాడుతూ మా ఇంట్లో నిజమైన పండుగ రోజని,సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని,మా లాంటి పేదలకు దైవంతో సమానమని, ఇల్లులేని మా లాంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అని, వారికి మేము జీవతాంతం

..మిగతా | 2 | లో

## అభివృద్ధిలో రామచంద్రాపురం పరుగులు



ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రూ. 26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు




# మెగా డీఎస్సీ కావాలి

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనంకు యత్నం.. అడ్డుకున్న పోలీసులు

**ఓయూ,విశాలభారతి:** టీఎస్పీఎస్సీ ని బై కాట్ చేయాల్సిన అవసరం ఉందని,ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఎన్ సి సి గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనంకు విద్యార్థులు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని,అది విద్యార్థుల, నిరుద్యోగుల విశ్వాసం

..మిగతా | 2 | లో



# ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి

2

ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు



# ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు**

**పటాన్ చెరువిశాలభారతి:** ఆశా వర్కర్ల కు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమ్మెలో భాగంగా 5 వరోజు గురువారం పటాన్ చెరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తహసిల్దార్ భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ప్రస్తుతం వారికి 9 వేల పారితోషకం వస్తుందని, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని చెప్పారు. ఆశా వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశా వర్కర్ల కు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గీత, హైమవతి, మాధవి, వైశ్నవి, వీరమని, సరిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




# మెగా డీఎస్సీ కావాలి

**సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనంకు యత్నం -అడ్డుకున్న పోలీసులు.**

**ఓయూ,విశాలభారతి:** టీఎస్పీఎస్సీ ని బై కాట్ చేయాల్సిన అవసరం ఉందని,ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఎన్ సి సి గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనంకు విద్యార్థులు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని,అది విద్యార్థుల, నిరుద్యోగుల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన 13086డిఎస్సి పోస్టులను ప్రకటించాలని, టి ఎస్ పి ఎస్ సి బోర్డులో నమోదు చేసుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రవితేజ గౌడ్, టిపిసిసి లీగల్ కన్వీనర్, వెంకట్ నాయక్ తేజవత్, ఎన్ ఎస్ యు ఐ స్టేట్ సెక్రటరీ మేడ శ్రీను,ఎన్ ఎస్ యు ఐ ఓ యు ప్రెసిడెంట్,వికాస్ఓ యూ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ ,ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు మరియు తదితర విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలను కేసీఆర్ నెరవేర్చిండు

- అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవరసం లేదు
- పైసా ఖర్చు లేకుండా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం లు
- మూడవ విడతలో 1816 మంది లబ్దిదారుల ఎంపిక
- 3 విడతలలో కలిపి 2816 మంది ఇండ్ల కేటాయింపు
- ఇండ్లు పొందిన లబ్దిదారులతో ఆత్మీయ సమావేశం



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అబ్బుర పరిచే ఆత్మగౌరవ సౌధం డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాండమైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆన్ లైన్ డ్రా లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఎంపికైన 1816 మంది లబ్దిదారులు శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి,కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో పాల్గొన్నారు.ఈ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు మాట్లాడుతూ మా ఇంట్లో నిజమైన పండుగ రోజని,సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని,మా లాంటి పేదలకు దైవంతో సమానమని, ఇల్లులేని మా లాంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అని, వారికి మేము జీవతాంతం ఋణాపడి ఉంటామన్నారు. చాలా సంతోషంగా ఉందని మంత్రి కేటీఆర్ గారికి,ఎంపీ రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే గాంధీల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పేదల పక్షపాతి అని, అభివృద్ధి ,సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తుందని,దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ ఎన్నో సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని రంజిత్ రెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానస పుత్రిక పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం ఒకటని అన్నారు. పేదలకు ఉచితంగా ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో చేపట్టి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చి,ఆత్మగౌరవంతో గొప్పగా జీవించాలనే ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ,తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించిన ఘనత తెలంగాణ ప్రభుత్వాన్ని దేనని తెలిపారు. మొదటి,రెండవ దశలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించామని అక్టోబర్ 2నుంచి 5 వరకు మూడవ దశ లో దాదాపు మరో 36,907 ఇండ్లను మరోసారి అందించనున్నమన్నారు. శేరిలింగంపల్లి లో మొత్తం 1816 మందికి పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన,లబ్దిదారులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. పేదలు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ ద్వారా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అభివృద్ధిలో రామచంద్రాపురం పరుగులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**పటాన్ చెరు(రామచంద్రపురం)విశాల భారతి:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ముందుకు తీసుకొని వెళ్తున్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 26 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వివిధ భవనాలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయని, ఇందుకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఒకేరోజు 26 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం కేవలం కేసీఆర్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పుష్ప నాగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రమోద్ గౌడ్, ఐలేష్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు, కాలనీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# సామాజిక మార్పుకి నిదర్శనమే సాహిత్యంలో విభిన్న ధోరణులు



**శేరిలింగంపల్లి,విశాల భారతి :** తెలుగు సాహిత్యంలో విభిన్న ప్రక్రియలు, విభిన్న ధోరణులు రావడమనేది సమాజంలో వస్తున్న మార్పులకు, ఒక ప్రజాస్వామిక ఆలోచనా ధోరణికి నిదర్శనమని, తెలుగు సాహితీవేత్తల ప్రతిభా పాటవాలకు పాఠకులు పట్టం కట్టడమేనని హెచ్.సి.యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ‘‘ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు’’ అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ సదస్సు లో అంతర్జాలం ద్వారా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ముఖ్యవక్తగా మాట్లాడారు. తెలుగు సాహిత్యం ఒకవైపు భారతీయ సమైక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూనే,తెలుగు వారి అస్తిత్వాన్ని నిలుపుకుంటూ సామాజిక మార్పుని ఆహ్వానిస్తూ వివిధ సాహిత్య ధోరణులు వచ్చాయని ఆయన సోదాహరణంగా వివరించారు. వ్యాసుని భారతాన్ని తెలుగులో కవిత్రయం,వాల్మీకి రామాయణాన్ని వివిధ కవులు తెలుగులోకి అనుసృజన చేయడంతో పాటు, భాగవతం, మహాకవి కాళిదాసు రచనలు, ప్రబంధాలు, కావ్యాలు, తర్వాత కథలు, నవలలు, నాటకాలు, వచన కవిత్వం, మినీ కవిత్వం వంటి అనేక ప్రక్రియలు, రూపాల్లో ఎంతో వైవిధ్యంతో కూడిన సాహిత్యం వచ్చిందన్నారు. ఆధునిక వచన కవిత్వంలో వచ్చిన రూపపరమైన మార్పుల్లో మినీకవిత్వం, హైకూలు, నానీలు, నానోలు, ముక్తకాలు, టుమ్రీలు, మొగ్గలు, రవ్వలు, రెక్కలు మొదలైన ప్రయోగాలు కనిపిస్తున్నాయనీ వాటిని సాహిత్యంలో నూతనత్వానికీ, మార్పుకీ, నూతన అభిరుచులకు ప్రాతినిధ్యాలుగా తీసుకోవాలని ఆచార్య దార్ల వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కమీషన్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలాభాస్కర్ ఈ సదస్సులో సమర్పించబోయే ప్రసంగాలు, పరిశోధన వ్యాసాల సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅతిథిగా జాయింట్ సెక్రటరీ డా.ఆర్.డేవిడ్ కుమారస్వామి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా.చప్పిడి కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ప్రసాద్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు,ఐక్యుఏసి కోర్డినేటర్ డా.ఎం. మధు, సదస్సు నిర్వాహకులు, తెలుగుశాఖ అధ్యక్షులు డా.జి.వెంకట్ లాల్, సహ నిర్వాహకులు పి.నాగేశ్వరరావు, ప్రధాన వక్తలుగా వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన నారాయణ స్వామి యోగి (న్యూజెర్సి), డా.తొట్టెంపూడి శ్రీగణేశ్ (జర్మనీ), ఆచార్య కొప్పుల ఈశ్వర్ బాబు (ఇథియోపియా), ఆచార్య విస్తాలి శంకరరావు (చెన్నై), ఆచార్య గోనానాయక్, ఆచార్య చింతకింద కాశీం (హైదరాబాద్), ఆచార్య ఎ.జ్యోతి (వరంగల్), ఆచార్య ఎన్.కృష్ణారావు (గుంటూరు), డా.కెవిఎన్ డి ప్రసాద్, డా.టి. సత్యనారాయణ (రాజమహేంద్రవరం), ఆచార్య జొన్నలగడ్డ వెంకటరమణ (మదురై), డా. బూసి వెంకటస్వామి (విశాఖపట్టణం) తదితరులు పాల్గొని తెలుగు సాహిత్యంలోని విభిన్నధోరణుల గురించి ప్రసంగించారు.



# వినాయక పూజల్లో రఘునాథ్ యాదవ్

**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివిధ కాలనీల్లో రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ విగ్నేశ్వరుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం కొండపూర్, హైదర్ నగర్, శేరిలింగంపల్లి డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ,పాపిరెడ్డి కాలనీ,మార్తాండ నగర్ తదితర కాలనీలలో మండపాలను సందర్శించారు.అనంతరం అన్న ప్రసాదలను భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో కే. శశికాంత్,రాములు గౌడ్, సలీం,భరత్ యాదవ్,కిరణ్ రెడ్డి,నిర్మల,రామకృష్ణ,వెంకటేశ్వర్ రెడ్డి,మోసిన్, సాయి కిరణ్, గౌతమ్, శేఖర్, మధు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**



**ఓయూ,విశాలభారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తుందని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అన్ని వసతులతో కూడిన ఆసుపత్రులను ప్రారంభించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ గా ఆయుష్ పేద ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడింది అని అలాగే వారి ఆరోగ్యం పట్ల ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలి అనేది తెలిపారు.తార్నాక డివిజన్లోని లాలాపేట యు పి హెచ్ సి లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లో వారం వారం ఆరోగ్యమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ఉచిత మందులు వ్యాధి నిర్ధారణ సేవలతో కూడిన ఔట్ పేషెంట్ సేవలను అందించనున్నట్లు చెప్పారు. టెలి కన్సల్టేషన్ తో పాటు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. యోగా, వెల్ నెస్ సెషన్లు కూడా ఉంటాయన్నారు. డయాలసిస్, అవయవ మార్పిడి ఖరీదైన చికిత్సలను సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని చెప్పారు. నగరం నలుమూలల అత్యాధునిక సదుపాయాలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నగరంలోని అన్ని వాడల్లో ప్రజలు వైద్య సదుపాయాన్ని వినియోగించుకునేందుకు బస్తీ దవఖానాలను సైతం ప్రారంభించి, అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందిలు మెడికల్ ఆఫీసర్ షోషిల్య, పల్లవి ఇతర వైద్య సిబ్బంది మరియు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఖాజా పాషా, ఎర్ర నాగరాజు, హరిలాల్ , అనిల్ ,కల్యాణి, అనసూయ, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిటిజన్ హాస్పిటల్,సౌజన్యంతో గుండె సంబంధిత వ్యాధులపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి.గరుచైతన్య (కార్డియాలజిస్ట్, సిటిజన్ హాస్పిటల్) హాజరై మాట్లాడారు. "ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు" అని తెలిపారు.దీని ప్రధాన ఉద్దేశం రోజురోజుకు గుండెజబ్బులు, గుండెపోటుతో ప్రపంచ వ్యాప్తంగా కోటి డెబ్బై లక్షల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ఇది మొత్తం ప్రపంచ మరణాలలో 31 శాతం మంది ఈవిధమైన గుండె సంబంధిత మరణాలుగా నమోదవుతున్నాయి.దాని వలన ప్రాణనష్టంతో పాటు ఆర్థికనష్టం కూడా జరుగుతూ ఉందని పేర్కొన్నారు.గుండె మానవ శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటని,అది సరిగా పనిచేయకపోవడమే ప్రాణాంతకం అవుతుందన్నారు. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్యసంస్థ,వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు ఈ విధమైన గుండె సంబంధిత జబ్బులపై ప్రజలలో సంపూర్ణమైన అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వెల్లడించారు.ఈ సంవత్సరం నినాదం హృదయాన్ని హృదయాన్ని తెలుసుకోండి, హృదయాన్ని గెలుచుకోండి అని చేస్తున్నారు .ఈ వ్యాధి రావడానికి గల కారణాలు పొగాకు పొగాకు ఉత్పత్తులు వాడటం వలన,ఆల్కహాల్, మాదక ద్రవ్యాల వినియోగము వలన, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తినడం వలన,తగినంత శారీరకశ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడుల వలన, అధిక రక్తపోటు,కిడ్నీ, దంత వ్యాధుల వలన గుండె జబ్బులు వస్తాయన్నారు .ఈ వ్యాధి లక్షణాలు అస్థిరంగా రొమ్మునొప్పి,అధిక రక్తపోటు, గుండె పనివిధానం అసాధారణంగా ఉండటం లాంటి లక్షణాలుగా ఉంటాయి అన్నారు.కేవలం పిడికెడు గుండె మానవ జీవితాన్ని నిర్దేశిస్తుందని,కనుక మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండాలంటే తాజా ఆకుకూరలు,కొవ్వు శాతం తక్కువగా ఉండటంతో పాటు ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం ఎక్కువగా ఉన్న వాటినే ఆహారంగా తీసుకోవాలని వైద్యులు సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 75 శాతం మరణాలు గుండె జబ్బుల వలననే జరుగుతున్నాయని అన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా అశ్రద్ధ చేయకుండా గుండె సంబంధిత వైద్యుని సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని" తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు లింగారెడ్డి, చంద్రశేఖర్ భట్, ఆచార్య సుదర్శన్,నాగేశ్వరరావు, పహ్లాదుడు,డాక్టర్ సత్యలక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విష్ణు ప్రసాద్, శివరామకృష్ణ, సత్యనారాయణ, రామకృష్ణ, వాణి సాంబశివరావు, నాగేంద్ర, హాస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేసిక్ లైఫ్ సెన్స్ ప్రదర్శించి ఎలా చేయాలో చూపించారు.

# మృతుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన బాల్ రెడ్డి



**జిన్నారం, విశాల భారతి:** ఈ నెల 16వ తేదీన బొల్లారం మున్సిపాలిటీ శివారు గండిగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్న విషయం విధితమే. ప్రమాదానికి కారణమైన లారీ యజమానితో మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి చర్చించి మృతుడు ప్రవీణ్ తల్లిదండ్రులు పార్వతి హేమ సుందర్రావులకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని శుక్రవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాదగిరి, కాంట్రాక్టర్ లైసెట్టి లక్ష్మీనారాయణ, లారీ యజమాని తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com



# శాసనసభ ఎన్నికల అభ్యర్థులు వ్యయంపై ప్రత్యేక శిక్షణ





**శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి**

**మేడ్చల్,విశాలభారతి:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన అభ్యర్థుల వ్యయంపై శిక్షణ నిర్వహిస్తున్నమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అధికారులైన జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కేశూరామ్ నాయక్, పాల్గొనగా రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్, డీసీవో శ్రీనివాసమూర్తి, జిల్లా ట్రెజరీ అధికారి నర్సింహా రావు, ఆయా విషయాలపై రెండు వందల మందికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు ఉదయం మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల అధికారులకు, సాయంత్రం కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజవకర్గాలకు చెందిన ఎన్నికల అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో విధులు, ఎన్నికల ఖర్చులు తదితర విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అదే విధంగా ఎన్నికల వ్యయానికి సంబంధించి మానిటరింగ్ చేయడం, ఈవీఎమ్ లు, పోలింగ్ కేంద్రాలు, చట్టపరమైన నిబంధనలు, ఫిర్యాదులు తదితర వివరాల గురించి శిక్షణ కార్యక్రమంలో వివరించారు. జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉంటుందని అందుకు చేపట్టాల్సిన కార్యాచరణను తెలియజెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వీఎస్టీ, వీవీటీ, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



వినాయక నవరాత్రుల్లో భక్తుల పూజలు అందుకున్న బాడ గణేష్ లడ్డును శుక్రవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డును సాయి బాలాజీ కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్స్ పరమేష్,రమేష్ సొంతం చేసుకున్నారు.

# గుండె సంరక్షణ పై సిటిజన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వాక్ థాన్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రపంచ హృద్రోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శేరిలింగంపల్లిలోని సిటిజన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యులు,సిబ్బంది వాక్ థాన్ నిర్వహించారు. గుండె సంరక్షణ,ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్లే కార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ భేల్ (బీహెచ్ఈఎల్)చౌరస్తా వరకు వాక్ దాన్ చేశారు. కార్యక్రమాన్ని ఆసుపత్రి రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ ప్రభాకర్ ప్రారంభించి మాట్లాడుతూ దైనందిన జీవితం ఒత్తిడితో కూడుకున్నదని,తగినంత నిద్ర లేక పోవడం,మానసిక,శారీరక ఒత్తిడి కారణంగా గుండె జబ్బులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.సాధ్యమైనంత వరకు గుండెకు ఒత్తిడి కల్పించకుండా ఉంటే రోగాలు దరి చేరకుండా ఉంటాయన్నారు.ప్రతి ఏటా హృద్రోగ దినోత్సవం సందర్భంగా సిటిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు,సదస్సులను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గుండె సంరక్షణ,ఆరోగ్యకరమైన జీవన శైలి అంశంపై ప్రజల్లో అవగాహన కలిగిన నాడే రోగాలను నయం చేయవచ్చని తెలిపారు.ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు.ప్రతిరోజు నడక, వ్యాయామం దినచర్యలో భాగం కావాలన్నారు.

ఆసుపత్రి సీనియర్ హృద్రోగ నిపుణులు డాక్టర్ సుధీర్ కోగంటి మాట్లాడుతూ ఒళ్ళు నొప్పులు, నీరసం,నిద్రలేమి, ఆందోళన,కోపం,అసహనం, మతిమరుపు వంటివి గుండె జబ్బుకు ముందస్తు సూచనలుగా అనుమానించాలని పేర్కొన్నారు. ముందుగా పరీక్షలు చేయించుకోవడం వల్ల గుండె జబ్బుల బారిన పడకుండా ఉండొచ్చు అన్నారు. గుండెపై ఒత్తిడి పడకుండా చూసుకోవాలని సూచించారు. మారిన జీవన శైలి మానసిక ఒత్తిడిలు,ఆహారపు అలవాట్లలో కొలెస్ట్రాల్ పెరిగి రక్తం సరిగ్గా ప్రవహించక పోవడం తదితర కారణాలవల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.ఎటువంటి సూచనలు కలిగితే వైద్యులను సంప్రదించి గుండె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కొవ్వు పదార్థాలను తగ్గిస్తే,మంచిదన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మా దేవాలయాన్ని కాపాడండి సర్

అల్వాల్, విశాలభారతి: గత మూడు వందల సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న నల్ల పోచమ్మ దేవాలయం చాలా ప్రాముఖ్యమైంది. కాలనీవాసులందరం ఆరాధ్య దైవంగా నల్ల పోచమ్మ పూజిస్తున్నమని, ఇప్పుడు ఆ గుడి పక్కన నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ను నిర్మిస్తూ గుడిని క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని ఓల్డ్ ఆల్వాల్ లోని హరిజన బస్తీకి చెందిన కాలనీవాసులు మున్సిపాలిటీ కమిషనర్ మరియు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. మా గుడిని కాపాడండని పేర్కొన్నారు. లేనియెడల కలెక్టరెట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించాలి





**హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి సాంబరాజు**

**ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం**

**పటాన్ చెరువిశాలభారతి:** వృద్ధులను గౌరవించడంతోపాటు వారిని ఆదరించాల్సిన బాధ్యత సమాజంలోని అందరిపై ఉందని హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి ఎల్లబోయిన సాంబరాజు అన్నారు. ఏషియన్ పెయింట్స్, హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ సంయుక్తంగా సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం సహకారంతో శుక్రవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబరాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది మందిలో ఒకరు 60 ఏండ్లు పైబడి ఉన్నారని తెలిపారు. సమాజంలో వృద్ధ మహిళలు మరింత ఎక్కువగా నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా వారి పట్ల ప్రేమతో, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు గడ్డం శ్రీశైలం, అంజిరెడ్డి, ఉప సర్పంచ్ శోభ క్రిష్ణారెడ్డి, మడపతి రవి కుమార్, హెల్ప్ ఏజ్ ఇండియా సిబ్బంది డాక్టర్ అంజలి, పి. గణేష్ కుమార్, జీ. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై అవగాహన



**శామీర్ పేట్ గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక**




శామీర్ పేట్, విశాలభారతి: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను కార్యదర్శి మౌనిక తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటు శక్తివంతమైన ఆయుధం దాన్ని ప్రజలు సరిగ్గా వాడుకావాలని అన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, గ్రామ సర్పంచ్ బాలమణి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు